బొట్లవానితండా ఆశ్రమ పాఠశాలలో పరీక్షలు రాస్తున్న విద్యార్థినులు

ఎస్‌ఏ-2 పరీక్షలు ప్రారంభం

బొంరాస్‌పేట, ఏప్రిల్ 15 : జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు సోమవారం సమ్మెటివ్-2 పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 22 వరకు ఈ పరీక్షలను నిర్వహిస్తారు. పదో తరగతి పరీక్షలు ఇప్పటికే ముగియగా 1 నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఎస్‌ఏ-2 పరీక్షలను నిర్వహిస్తున్నారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల పరిధిలో ఉన్న సుమారు 85 వేలకుపైగా విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. 22 వరకు పరీక్షలను నిర్వహించి వాటిని ఎప్పటికప్పుడు మూల్యాంకనం చేసి విద్యార్థులు సాధించిన మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. 23న తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి వారి సమక్షంలోనే ఫలితాలు ప్రకటించి విద్యార్థులకు ప్రగతిపత్రాలను అందజేస్తారు. పాఠశాలలకు 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉంటాయి. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభమవుతాయి.

దొంగల బీభత్సం..
రెండు గ్రామాల్లో చోరీ

యాచారం, ఏప్రిల్ 15 : తాళం వేసి ఉన్న ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న 20 తులాల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లిన సంఘటన మండలంలోని గున్‌గల్ గ్రామంలో సోమవారం వెలుగుచూసింది. సీఐ శంకర్‌కుమార్ కథనం ప్రకారం.. గున్‌గల్ గ్రామానికి చెందిన మహ్మద్ రఫీ ఆదివారం ఇంటికి తాళం వేసి మిద్దెపై నిద్రిస్తున్నాడు. ఇదే అదనుగా భావించిన దొంగలు ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లో ఉన్న కిలో వెండి, తులం బంగారం ఎత్తుకెళ్లారు. అదే గ్రామానికి చెందిన డేరంగుల సుగుణమ్మ ఇంట్లో 15తులాల వెండి, రూ.30,000లను ఎత్తుకెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఈమేరకు సీఐ నరసింహారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ముచ్చర్లలో..

హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కందుకూరు మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన కోసిక శ్రీశైలం ఎండాకాలం కావడంతో ఆదివారం ఇంటికి తాళం వేసి మిద్దెపై నిద్రిస్తున్నాడు. ఇదే అదనుగా భావించిన దొంగలు ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లో ఉన్న కిలో వెండి, తులం బంగారం ఎత్తుకెళ్లారు. అదే గ్రామానికి చెందిన డేరంగుల సుగుణమ్మ ఇంట్లో 15తులాల వెండి, రూ.30,000లను ఎత్తుకెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఈమేరకు సీఐ నరసింహారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గృహజ్యోతికి షాక్..

- వేసవిలో లబ్ధిదారులకు బిల్లుల మోత
- మార్చి నెలలో గిర్రున తిరిగిన మీటర్లు
- ఏప్రిల్‌లోనూ ఇదే తీరు
- 21 సర్కిళ్లలో 36 లక్షలు మంది అర్హులు
- 10 లక్షల మందికి 200 యూనిట్లు దాటిన కరెంటు బిల్లులు

టీఎస్‌ఎస్‌పీడీసీఎల్ డిస్కంలో పరిధి(21 సర్కిళ్లు)లో

మొత్తం విద్యుత్ కనెక్షన్‌లు - **1.13** కోట్లు

జీహెచ్‌ఎంసీ పరిధిలో (9 సర్కిళ్లు) మొత్తం విద్యుత్ కనెక్షన్‌లు - 60.80 లక్షలు

మొత్తం డిస్కం పరిధిలో గృహ జ్యోతి పథకం లబ్ధిదారులు సుమారు - **36** లక్షల మంది

సిటీబ్యూరో : గృహజ్యోతి పథకం లబ్ధిదారులకు బిల్లుల షాక్ తగిలింది. మార్చి నెలలో విద్యుత్ మీటర్లు గిర్రున తిరిగేశాయి. ఫలితంగా 200 యూనిట్ల లోపు ఉండాల్సిన కరెంటు వినియోగం కాస్తా 250 నుంచి 300 యూనిట్లు దాటింది. అంతకు ముందు గృహజ్యోతి పథకానికి అర్హులుగా గుర్తించిన వారిలో సుమారు 10 లక్షల మంది ఒక్కసారిగా నిరుత్సాహానికి గురయ్యారు. మార్చి నెల నుంచి 200 యూనిట్ల లోపు విద్యుత్‌ను వినియోగించేవారికి 'గృహజ్యోతి' అమలు చేస్తామని ప్రకటించిన తర్వాత రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. మరోవైపు మార్చిలో విపరీతమైన ఎండల కారణంగా విద్యుత్ వినియోగం రికార్డు స్థాయిలో పెరిగింది. ఫలితంగా 200 యూనిట్లలోపు రావాల్సిన కరెంటు బిల్లు ఒక్కసారిగా మోతమోగడంతో గృహజ్యోతి లబ్ధిదారులు నిరాశ చెందారు.

మొత్తం 21 సర్కిళ్లలో..

టీఎస్‌ఎస్‌పీడీసీఎల్ పరిధిలో మొత్తం 21 సర్కిళ్లు ఉండగా, అందులో సుమారు 36 లక్షల మందిని అర్హులుగా గుర్తించారు. వీరందరికీ మార్చి నుంచి ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేసేందుకు మీటర్ రీడింగ్‌లో 200 యూనిట్ల కంటే తక్కువ వచ్చిన వారందరికీ ఫిబ్రవరి నెలకు సంబంధించి జీరో బిల్లులు జారీ చేస్తూ వచ్చారు.అదే సమయంలో రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఆయా జిల్లాల్లో జీరో బిల్లులు ఇవ్వలేదు. మార్చిలో మధ్యలోనే పార్లమెంటు ఎన్నికల కోడ్ రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. దీంతో గృహజ్యోతి అమలు ఎక్కడికక్కడే నిలిచిపోయింది.

మూడు నెలలు ఆగాల్సిందే..

ముఖ్యంగా గ్రేటర్ పరిధిలోని 9 సర్కిళ్లలో 60.80 లక్షల మంది విద్యుత్ వినియోగదారులు ఉన్నారు. అందులో గృహజ్యోతి లబ్ధిదారులు గ్రేటర్‌లోనే అధికంగా ఉన్నారు. ప్రస్తుతం ఏప్రిల్ మొదటి వారంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగింది. 2వ తేదీన 83.84 మిలియన్ రికార్డు యూనిట్లు నమోదయ్యాయి. మే నెల సైతం ఇంతకు మించి ఉండే అవకాశం ఉంటుందని.. సుమారు 90 మిలియన్ యూనిట్లు దాటుతుందని అంచనా వేశారు. ఇలా విద్యుత్ వినియోగదారుల బిల్లులు మోత మోగతుండగా, గృహజ్యోతి లబ్ధిదారులకు ఈ మూడు నెలలు ఉచితం దక్కనట్లేనని చెప్పవచ్చు.

నేడు బిరుదురాజు రామరాజు జయంతి

తెలుగు యూనివర్సిటీ : శ్రీకృష్ణదేవ రాయ తెలుగు భాషా నిలయం ఆధ్వర్యంలో 16న సాయంత్రం జానపద సాహిత్యోద్ధారకుడు బిరుదురాజు రామరాజు 99వ శతజయంతి సభ నిర్వహిస్తున్నట్లు భాషా నిలయం గౌరవ కార్యదర్శి ఉడయవర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిరుదురాజు రామరాజు స్మారక పరిశోధక పురస్కారాన్ని విద్యావేత్త కంచి విజయలక్ష్మికి ప్రదానం చేసి సత్కరించనున్నట్లు వెల్లడించారు.

20న సింగాపూర్‌లో మహిళా సదస్సు

రవీంద్రభారతి, ఏప్రిల్ 15: యునైటెడ్ నేషన్స్, యునిసెఫ్, యునెస్కో సహకారంతో ఇంటిగ్రేటెడ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ (ఐఆర్‌డీఏ) సింగపూర్‌లో అంతర్జాతీయ మహిళా సదస్సును నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు పి.వినయ్‌కుమార్ తెలిపారు. ఇండియా నుంచి పలువురు మహిళా ప్రముఖులు పాల్గొంటారని వివరించారు. ఈనెల 19న సదస్సులో పాల్గొనేందుకు వెళుతున్నట్లు తెలిపారు.

లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయాలి

వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్, ఏప్రిల్ 15 : జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను లక్ష్యం మేరకు లేబర్ సమీకరణ చేస్తూ ప్రజలకు ఉపయోగపడే పనులు చేయించాలని వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. సోమవారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులు పక్కా ప్రణాళికతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద కూలీల సంఖ్యను పెంచుతూ పనులు చేయించాలని, ప్రతి రోజూ పనులు పూర్తయిన వాటికి తప్పనిసరిగా ఎఫ్‌టీవో జనరేట్ చేయాలని తెలిపారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున అనారోగ్యంగా ఉన్న లేబర్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ పనిలోకి తీసుకోవద్దన్నారు. లేబర్ ఉదయమే వచ్చి పనులు చేసి మధ్యాహ్నం వరకు ఇంటికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని, లేబర్ పనిచేసే చోట తాగునీరు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీ పనుల్లో లేబర్ సమీకరణ చేస్తూ పద్ధతి ప్రకారం పనులు చేపడితే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని తెలిపారు. గ్రామపంచాయతీ, పట్టణ పరిధిలో తాగునీటి సరఫరాలో ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా తాగునీటి సమస్య ఏర్పడితే అధికారులు వెంటనే స్పందించి 24 గంటల్లో పరిష్కరించాలని ఆదేశించారు. ఎంపీడీవోలు, కమిషనర్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ వారితో మాట్లాడి స్కూళ్లలో మంజూరై పెండింగ్‌లో ఉన్న పనులను మొదలుపెట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి స్కూల్‌లో పిల్లలకు ఉపయోగపడే పనులు జరగాలని, స్కూల్స్‌లో పెండింగ్ పనులు నిర్వహించేందుకు స్పెషల్ అధికారిని నియమించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఏ శ్రీనివాసులు, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, డీఈవో, ఎంపీడీవోలు, ఏపీవోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మామిడిచెట్ల ఫల సాయం కోసం టెండర్లు

జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి సత్తార్

వికారాబాద్, ఏప్రిల్ 15 : వికారాబాద్ ప్రభుత్వ ఉద్యాన నర్సరీలోని మామిడి చెట్ల ఫల సాయం టెండర్లను కోరినట్లు జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి సత్తార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటను వికారాబాద్ మండలంలోని ప్రభుత్వ ఉద్యాన నర్సరీలో ఈ నెల 25న ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముందుగా లేదా ఈ నెల 24 సాయంత్రం 5 గంటల లోపు రూ.5 వేలు డిపాజిట్ చేయాలని ఆయన పేర్కొన్నారు. బహిరంగ వేలంలో ఎక్కువ మొత్తం పైకం బిడ్డు పలికిన వారికి మాత్రమే లీజుకు అనుమతించబడుతుందన్నారు. వేలంలో నెగ్గినవారు పాట మొత్తంలో సగం నగదు చెల్లించాల్సి ఉంటుందని, అలా చెల్లించకపోతే అతడి పాటను రద్దుచేసి వెంటనే రెండో వ్యక్తికి అనుమతి ఇస్తారన్నారు. వేలంలో నెగ్గిన వారు పూర్తి సొమ్మును చెల్లించిన తరువాతే పంట కోయటకు అనుమతి ఉంటుందన్నారు. వేలంలో నెగ్గినవారికి జూన్ 15 వరకు కాల పరిమితి ముగుస్తుందని తెలిపారు. పంట లీజు కాలంలో చెట్లకు ఏ విధమైన నష్టం వాటిల్లినా ఆ నష్టం యావత్తు శాఖ ద్వారా నిర్ణయించబడిన ప్రకారం పాటదారు భరించవలసి వస్తుందని వివరించారు. వేలం తేదీ నుంచి ఫలవృక్షముల సంరక్షణ, నీటి యాజమాన్యం, కాపలా వంటివి పాటదారుడు మాత్రమే భరించవలెనని తెలిపారు. వేలం పాటలో అనుకున్న రేటు రాకపోతే శాఖాపరంగా రద్దుచేయు అధికారం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

నృత్యగురువులకు ఉగాది పురస్కారాలు



పురస్కారాలను అందజేసిన ఎస్పీ రామదాస్ తేజావత్, కొలకలూరి ఇనాక్

ముషీరాబాద్, ఏప్రిల్ 15: మహతి ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో సోమవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో సంగీత నాట్య గురువులు, నృత్యకారులకు ఉగాది బాల పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. కార్యక్రమంలో పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, పనపర్తి జిల్లా అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్ ముఖ్యఅతిథులుగా పాల్గొని నాట్య గురువులు, నృత్యకారులకు పురస్కారాలను అందచేశారు. కార్యక్రమంలో దైవజ్ఞశర్మ, పసుమర్తి శేషుబాబు, ధన్‌రాజ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న అర్ధనారీశ్వరం..

తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, హరినామయి నృత్యాలయ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం రవీంద్రభారతిలో అర్ధనారీశ్వరం కూచిపూడి నాట్యప్రదర్శన నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత డా.భాగవతుల సేతురాం, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఫౌండర్ చైర్మన్ మహిపాల్, మధులత, కళాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. – రవీంద్రభారతి, ఏప్రిల్ 15

ఆన్‌లైన్‌లో వేసవి సంగీత శిక్షణ

వసుధా మూర్తి

అంబర్‌పేట, ఏప్రిల్ 15: నల్లకుంటలోని శ్రీసాయి శృతి మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకొని ఆన్‌లైన్‌లో సంగీతంపై అవగాహన కల్పించుటకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ వసుధామూర్తి తెలిపారు. గాత్రము(ఓకల్)లో వివిధ వాగ్గేయకారుల కీర్తనలతో పాటు భజన్స్, ప్రైవేటు భక్తి గీతాల్లో కూడా శిక్షణ ఇస్తున్నామని ప్రిన్సిపాల్, ఆల్ ఇండియా రేడియో, టీవీ కళాకారుడు గౌరీభట్ల లక్ష్మణమూర్తి చెప్పారు. ఏప్రిల్ 22 నుంచి మే 24 వరకు ఉదయం 10 నుంచి 11 గంటల వరకు, ఐదేండ్ల నుంచి 14 సంవత్సరాల పిల్లలకు ప్రత్యేక శిక్షణ ఉంటుందని తెలిపారు. సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు 16 సంవత్సరాల పైబడిన వారికి శిక్షణ ఉంటుందని అన్నారు. అలాగే సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు కీబోర్డు(పియానో/హార్మోనియం)లో కూడా శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. వివరాల కోసం 83749 27736లో సంప్రదించాలని కోరారు.

భవన నిర్మాణ వ్యర్థాలా..?

'డోర్‌స్టెప్' సేవలు పొందండిలా..
వాట్సాప్ నంబర్ 9100927073, 7330000203

సిటీబ్యూరో, ఏప్రిల్ 15 (నమస్తే తెలంగాణ) : భవన నిర్మాణ వ్యర్థాలను తరలించేందుకు 'డోర్‌స్టెప్' సేవలను అందిస్తున్నట్లు బల్దియా కమిషనర్ రోనాల్డ్ రాస్ పేర్కొన్నారు. పౌరులు తమ భవన నిర్మాణ, పునరుద్ధరణ, మరమ్మతు నుంచి ఉత్పన్నమయ్యే సీ అండ్ డీ వ్యర్థాలను ఇంటి నుంచే తీసుకొని వెళ్లేందుకు నగదు చెల్లింపు సేవలను జీహెచ్‌ఎంసీ ఆమోదించిన ఏజెన్సీల నుంచి పొందవచ్చన్నారు. వివరాలకు బల్దియా వెబ్‌సైట్ www.ghmc.gov.in, My GHMC Appలతో పాటు వాట్సప్ నం. 9100927073, 7330000203లలో సంప్రదించవచ్చన్నారు. వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి, నీటి వనరులను రక్షించడానికి, వరదలను నివారించడానికి, భవిష్యత్ తరాలకు సహజ వనరులను అందించేలా సుస్థిరమైన స్వచ్ఛ హైదరాబాద్‌కు నిర్మాణ కూల్చివేత, వ్యర్థాల నిర్వహణ సజావుగా జరిగేలా ప్రజలు జీహెచ్‌ఎంసీ ఆమోదిత సీ అండ్ డీ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీల సేవలను వినియోగించుకోవాలని కమిషనర్ సూచించారు.

శిక్షణా తరగతులకు హాజరు కాని సిబ్బందిపై చర్యలు

షాబాద్, ఏప్రిల్ 15 : జిల్లాలో లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా పీవో, ఏపీవోలుగా ఎంపిక చేయబడిన 8126 మందికి ఏప్రిల్ 1, 2 తేదీల్లో పార్లమెంట్ నియోజకవర్గంవారీగా శిక్షణా శిబిరాలు నిర్వహించినట్లు రంగారెడ్డి ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణా తరగతులకు హాజరు కాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు కూడా జారీ చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు మినహాయింపు కోరకుండా, గైర్హాజరైన సిబ్బందికి రెండో విడుత శిక్షణా తరగతులు ఏప్రిల్ 10న కూడా నిర్వహించినట్లు పేర్కొన్నారు. అలాగే ఓపీవో సిబ్బందికి ఏప్రిల్ 6, 8 తేదీల్లో శిక్షణా శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. పీవో/ఏపీవో/ఓపీవో శిక్షణా తరగతులకు గైర్హాజరైన సిబ్బంది వెంటనే వారి శాఖాధిపతులకు రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేస్తూ, ఉల్లంఘనలను పాల్పడినవారిపై క్రమశిక్షణా చర్యలు మాత్రమే కాకుండా ఆర్‌ఓపీ యాక్ట్ కింద క్రిమినల్ కేసులు కూడా పెడతామని కలెక్టర్ పేర్కొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు

వికారాబాద్, ఏప్రిల్ 15 : జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. ధాన్యం కొనుగోలుపై సోమవారం పౌరసరఫరాల శాఖ అధికారులు, తహసీల్దార్లతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు 122 కేంద్రాలను ప్రారంభించామని, అవసరాల మేరకు 129 కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రారంభించబడిన కేంద్రాలను క్షేత్రస్థాయిలో తహసీల్దార్లు సందర్శించి రైతులకు అవసరమయ్యే సదుపాయాలను కల్పించేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు మధ్య దళారులను ఆశ్రయించకుండా, ప్రభుత్వం అందిస్తున్న కనీస మద్దతు ధరకు తమకు అందుబాటులో ఉన్న కేంద్రాల్లో మాత్రమే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. 2023-24 ఖరీఫ్‌కు సంబంధించిన కస్టం మిల్లింగ్ రైస్‌ను (సీఎంఆర్) వెంటవెంటనే ఎఫ్‌సీఐకి చేరేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. పౌరసరఫరాల అధికారులు, తహసీల్దార్‌లు సమన్వయంతో పనిచేస్తూ మిల్లులను సందర్శిస్తూ రోజువారీ మిల్లుల సామర్థ్యం మేరకు సీఎంఆర్‌ను ఎఫ్‌సీఐకి డెలివరీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. టెలీ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, రాహుల్‌శర్మ, పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ సుగుణాబాయి, పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాపై అధికారులతో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శశాంక

తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా

చర్యలు చేపట్టాలి

- రంగారెడ్డి కలెక్టర్ శశాంక
- ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపీడీవోలు, ఏఈలతో సమావేశం

షాబాద్, ఏప్రిల్ 15 : తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, ఎక్కడైనా సమస్య ఏర్పడితే సత్వరమే పరిష్కరించాలని రంగారెడ్డి కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం డివిజన్‌లోని మంచాల, యాచారం మండలాల్లో వేసవిలో తాగునీటి సరఫరాకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ శశాంక సంబంధిత ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపీడీవోలు, ఏఈలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవికాలం ముగిసి, వర్షాలు వచ్చే వరకు తాగునీటి సరఫరాను అనునిత్యం నిశితంగా పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో తాగునీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, ఒకవేళ ఎక్కడైనా సమస్య తలెత్తితే సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో తాగునీటి సరఫరా ఇబ్బందులు ఏర్పడే ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో తాగునీటి సరఫరాలో ఉత్పన్న మయ్యే సమస్యలను సత్వరం పరిష్కారం అయ్యేలా చూడాలని, తాగునీటి సరఫరాను ప్రతిరోజూ పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతి పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ రాజేశ్వర్‌రావు, ఆయా మండలాల ఎంపీడీవోలు, ఏఈలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆర్ఎస్పీ విజయం కోసం కృషి చేయాలి

ఆర్ఎస్పీ సపోర్టర్స్ మీట్ అఫ్ ఆర్గనైజర్ గోవింద్ శ్రీధర్

ఆర్ఎస్పీ సపోర్టర్స్ మీట్ అఫ్ కార్యక్రమంలో మాట్లాడుతున్న గోవింద్ శ్రీధర్

ఆమనగల్లు,(మాడ్గుల) ఏప్రిల్ 15 : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలుపు కోసం పార్టీలకు అతీతంగా కృషి చేయాలని ఆర్ఎస్పీ సపోర్టర్స్ మీట్ అఫ్ ఆర్గనైజర్ గోవింద్ శ్రీధర్ పిలుపునిచ్చారు. మాడ్గుల మండల పరిధి నల్లవారిపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన ఆర్ఎస్పీ సపోర్టర్స్ మీట్ అఫ్ కార్యక్రమంలో పార్టీలకతీతంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గోవింద్ శ్రీధర్ మాట్లాడుతూ.. అత్యున్నత హోదా, గౌరవాన్ని వదిలేసి గురుకుల సెక్రెటరీగా బాధ్యతలు స్వీకరించి వేలాదిమందిని అత్యున్నత హోదాలో నిలిపిన వ్యక్తి ఆర్ఎస్పీ అని గుర్తు చేశారు. మన ప్రాంతానికి చెందినవాడని.. సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తి అని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు.

రిటైర్మెంట్ బెనిఫిట్స్‌పై జీవోను ఉపసంహరించుకోవాలి

సీడీపీవో ప్రియదర్శినికి వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్

పరిగి, ఏప్రిల్ 15 : రిటైర్మెంట్ బెనిఫిట్స్‌పై ప్రభుత్వం ఇచ్చిన జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు అంగన్‌వాడీ టీచర్లకు రెండు లక్షలు, హెల్పర్లకు లక్ష రూపాయలు, 60 సంవత్సరాలు దాటిన వారికి వీడీఎస్ సదుపాయం కల్పిస్తూ జీవో జారీ చేయాలని పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నర్సమ్మ, అంగన్‌వాడీ టీచర్లు అంబాబాయి, వెంకటమ్మ, స్వరూప, మల్లమ్మ, ప్రమీల, పుల్లమ్మ, నిర్మల, విజయ సీడీపీవో ప్రియదర్శినికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవోను ఉపసంహరించుకోవాలని, లేకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హామీలు నెరవేర్చాలన్నారు.

చేవెళ్లలో కాసాని గెలుపు తథ్యం

ఎన్నికల ప్రచార రథాలను ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- ఎన్నికల ప్రచార రథాలు ప్రారంభం

మియాపూర్ , ఏప్రిల్ 15 : చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం తథ్యమని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. బీఆర్ఎస్ ఎంపీగా పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నేటి ప్రచార రథాలే.. వచ్చే నెలలో విజయ రథాలుగా మారతాయన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ప్రచార రథాలను సోమవారం ఎమ్మెల్యే గాంధీ తన నివాసం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి ఇతర పార్టీల్లో చేరి తమపై ప్రత్యర్థులుగా నిలబడుతున్న వారికి ఓటమి తప్పదన్నారు. చేవెళ్లలో రెండు సార్లు గులాబీ జెండాయే ఎగిరిందని, మూడోసారీ తమదే విజయమని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో చేవెళ్ల విశేష అభివృద్ధి సాధించిందని, ఇంటింటికీ వెళ్లి ఈ విషయాన్ని తెలపా లని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కళాకారులు తమ ఆటపాటలతో ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి, నార్నె శ్రీనివాస్‌రావు, మాధవరం రంగారావు, శ్రీనివాస్‌యాదవ్, భిక్షపతి, సంతోష్‌రావు, కాశీనాథ్, శ్రీనివాస్, రాజేశ్ చంద్ర, జగన్ పాల్గొన్నారు.

- వివేకానందనగర్ కాలనీలోని వేంకటేశ్వర ఆలయంలో శ్రీమదర్మరేల్ మంగా పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి 33వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.
- ఎల్లమ్మ బండ కమలమ్మకాలనీలో నూతనంగా నిర్మించిన అభయ వీరాంజనేయ దేవాలయంలో జరిగిన